## అంతర్యామి చిత్రం ..మొదటి షెడ్యూల్ పూర్తి



డా. మాధవ్ కథానాయకుడిగా శాంభవి క్రియేషన్స్ బ్యానర్ పై ఎం. సంజీవ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం అంతర్యామి. ఈ చిత్రం మొదటి షెడ్యూల్ ఇటీవల పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ చిత్ర వివరాలు తెలిపింది. ముందుగా చిత్ర యూనిట్ ప్రేక్షకులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపింది. ఈ చిత్రంలోని ప్రతీ పాత్ర ప్రతీ కుటుంబంతో కనెక్టు అవుతుందని , చిత్రం రెండో షెడ్యూల్‌ని డిసెంబర్ లో ప్రారంభిస్తామని చిత్ర దర్శకుడు ప్రసాద్ దాసరి చెప్పారు. ఓ వైవిధ్యమైన కథతో తమ చిత్రాన్ని నిర్మిస్తున్నామని , ఇందులోని ప్రతి సన్నివేశం మనింట్లోనే జరుగుతుందన్న అనుభూతి కలుగుతుందని దర్శకుడు ప్రసాద్ దాసరి చెప్పారు. అడుగడుగూ ఆసక్తి గొలిపే సన్నివేశాలతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామని, సహజత్వానికి చాలా దగ్గరగా ఉండే విధంగా ఈ చిత్రం ఉంటుందని ఆయన చెప్పారు.



## మార్కండేయ స్వామి ఆలయంలో మాజీ ఎంపి భరత్ లక్ష బిళ్వార్చన

**సృజనక్రాంతి/రాజమండ్రి సిటి :** మాస శివరాత్రిని పురస్కరించుకుని స్థానిక మార్కండేయ స్వామి వారి ఆలయంలో మాజీ ఎంపి భరత్‌రామ్ ఆదివారం లక్ష బిళ్వార్చన పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆయన గోదావరిలో పవిత్ర పూజలు నిర్వహించారు. వేద పండితుల వేద మంత్రాల మధ్య అత్యంత శాస్త్రోక్తంగా జరిగిన లక్ష బిళ్వార్చన కార్యక్రమంలో భరత్ కుటుంబ సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్ రామ్ మాట్లాడుతూ గోదావరి కలుషితం కావడం, కనీసం ఘాట్ల పరిశుభ్రదత చేయక పోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దీపావళి ముగిసిన వెంటనే కార్తీక మాసం ప్రారంభం అవుతుందని అప్పటిలోగా కొత్తగా వచ్చిన కమిషనర్, జిల్లా కలెక్టర్ ఘాట్లను పరిశుభ్రం చేయించాలని కోరారు. లక్షలాదిమంది భక్తులు కార్తీక మాసం సందర్భంగా పవిత్ర స్నానాలు ఆచరిస్తారని, కనుక ఘాట్లు, పవిత్ర గోదావరి జలాలు కలుషితం కాకుండా చూడాలని కోరుతూ ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రతి ఏడాది మాస శివరాత్రి నాడు తమ కుటుంబం మార్కండేయ స్వామి ఆలయం లో క్రమం తప్పకుండా ప్రత్యేక పూజలు నిర్వహిస్తుందని రాష్ట్ర బిసి ఐక్య వేదిక నేత మార్గాని నాగేశ్వర రావు అన్నారు. ప్రజలంతా నరకాసురుడి వధ జరిగిన నరక చతుర్ధశి రోజును , దీపావళిని సంతోషంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.